నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

కించపరచి పిదప కిలకిలనవ్వుట
గొప్పగాదు వినుము తప్పునదియు
పరులమేలుకోరు పద్ధతి నీకున్న
మంచిజరుగునెపుడు సంచితముగ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 167 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 14-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




## భారత్,చైనాలపై టారిఫ్ విధించండి

- జీ-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి
- ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపడానికేనంటు వెల్లడి

వాషింగ్టన్,
రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు-, జి 7 దేశాలు అంగీకరించినట్లు- తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు


-మిగతా 2 లో


# దేశానికి మణిహారం మణిపూర్



### రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుత వాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- మోడీ రాకతో భారీగా భద్రత ఏర్పాట్లు



ఇంఫాల్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో

-మిగతా 2 లో

## కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

- రాష్ట్రానికి రావాల్సిన 71శాతం రాబడతాం
- ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాలా నష్టపోయామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు-, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 811 టీ-ఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు,

-మిగతా 2 లో



## మణిపూర్‌లో ఇప్పుడా పర్యటించేది

- మోడీ పర్యటనపై ప్రియాంక పెదవి విరుపు

వయనాడ్
జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్ట కరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి

-మిగతా 2 లో

## ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారినవ్?..

- నియోజకవర్గ అభివృద్ధి కోసమా?
- లేదా నీ సొంత అభివృద్ధి కోసమా
- గద్వాల ఎమ్మెల్యేను నిలదీసిన కేటీఆర్



2 లో

## జపాన్‌లో కొత్త రికార్డు

- లక్షకు చేరిన 100 ఏళ్లు దాటిన వృద్ధుల సంఖ్య

టోక్యో
జపాన్ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఆ దేశంలో వంద ఏళ్లు దాటిన వృద్ధుల సంఖ్య లక్ష దాటినట్లు ప్రభుత్వం వెల్లడించింది. వరుసగా 55వ సంవత్సరం ఆ దేశం కొత్త రికార్డును నమోదు చేసింది. సెప్టెంబర్‌లో శతాధిక వృద్ధుల సంఖ్య 99,763 మందికి చేరుకున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి శుక్రవారం వెల్లడించారు. అయితే దీంట్లో 88 శాతం మంది మహిళలే ఉండడం గమనార్హం.అత్యధిక కాలం జీవిస్తున్న వారి సంఖ్య జపాన్‌లో అధికం. ఆ లిస్టులో జపాన్ టాప్‌లో ఉంటుంది. ప్రపంచంలోని అత్యంత వృద్ధ వ్యక్తి ఆ దేశంలో జీవిస్తున్నట్లు రికార్డులు ఉన్నాయి. చాలా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల జపాన్ ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తున్నారు. కానీ అక్కడ జనన రేటు

-మిగతా 2 లో



# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

### తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే

- కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
- న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం





హైదరాబాద్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు.

-మిగతా 2 లో



## సోషల్ వెల్ఫేర్ స్టాప్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉప్పు సత్యనారాయణ ఘన విజయం...

ఫలితాలు ప్రకటించిన ఎన్నికల అధికారులు కె.శ్రీకాంత్, మెట్టు నాగిరెడ్డి...



హైదరాబాద్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):
తెలంగాణ ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ స్టాప్ అసోసియేషన్ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. సోషల్ వెల్ఫేర్ చరిత్రలోనే మొదటిసారిగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు జరిగిన ఎన్నికలలో రాష్ట్రం నలుమూలల నుంచి మినిస్టీరియల్ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎన్నికల్లో పాల్గొన్నారు. కొత్తపేటలోని బిజెఆర్ భవన్ లో జరిగిన ఎన్నికల లో సోషల్ వెల్ఫేర్ స్టాప్ అసోసియేషన్ అధ్యక్షుని పోటీచేసిన ఉప్పు సత్యనారాయణ కు పోలైన ఓట్లలో 81 ఓట్ల రాగా సమీప అభ్యర్థి శంకరయ్యకు 32 ఓట్లు రాగా

-మిగతా 2 లో

## రష్యా ద్వీపకల్పంలో శక్తివంతమైన భూకంపం..

- సునామీ వార్నింగ్ జారీ
- రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదు




మాస్కో:
రష్యాలోని కామ్‌చట్కా ద్వీపకల్పంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై ఆ భూకం తీవ్రత 7.7గా నమోదు అయ్యింది. దీంతో అధికారులు సునామీ వార్నింగ్ జారీ చేశారు. అన్ని ఎమర్జెన్సీ సర్వీసులను హై అలర్ట్‌లో ఉంచారు. కామ్‌చట్కా ప్రాంతీయ రాజధాని పెట్రోపవలోస్కీ లో భూకంప తీవ్రత 6.3గా ఉన్నట్లు గవర్నర్ వ్లాదిమిర్ సోలోడోవ్ తెలిపారు.బలమైన భూకంపం రావడంతో.. స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. కీలక ప్రదేశాలను, రెసిడెన్షియల్ బిల్డింగ్‌లను తనిఖీ చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎటువంటి డ్యామేజ్ అయినట్లు రిపోర్టు కాలేదు. నివాసితులు జాగ్రత్తగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. తీర ప్రాంతంలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సునామీ వార్నింగ్ జారీ చేశామని, ఖాలకిట్రిస్కీ బీచ్‌కు వెళ్తున్న సమయంలో అందరు జాగ్రత్తగా ఉండాలన్నారు.జూలై 30వ తేదీన ఇదే ప్రాంతంలో సుమారు 8.8 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. 1952 తర్వాత వచ్చిన అత్యంత శక్తివంతమైన భూకంపం అదే. ఆ భూకంప తీవ్రతకు రెండు మీటర్ల మేర ద్వీపకల్పం కదిలింది. దీంతో పసిఫిక్ తీరంలో సునామీ వచ్చింది.

## యూపీపీఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్

బీజేపీ అద్యక్షుడు రామ్ డిమాండ్



హైదరాబాద్,
యూపీపీఎస్సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో

-మిగతా 2 లో

## ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

అవసరమైతే వారికి ఆయుధాలు కూడా ఇస్తాం
అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..

-మిగతా 2 లో



# దేశానికి మణిహారం మణిపూర్

(మొదటి తరువాయి)

పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయితీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయితీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయులయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

# ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారినవ్?

### నియోజకవర్గ అభివృద్ధి కోసమా? లేదా నీ సొంత అభివృద్ధి కోసమా గద్వాల ఎమ్మెల్యేను నిలదీసిన కేటీఆర్



**హైదరాబాద్,**

ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారావని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమా? లేదా నీ సొంత అభివృద్ధి కోసమా అని ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫాంతో పోటీచేసి గెలిచాక పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా.. అధికార పార్టీకి పెద్ద ఎత్తున పలువురు నాయకులు గుడ్‌బై చెప్పి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా గద్వాలలో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. నేను కాంగ్రెస్‌లో ఎందుకు చేరతానని కృష్ణమోహన్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో గద్వాల ప్రచారానికి వచ్చినప్పుడు, వైఎస్ఆర్ చౌరస్తాలో మీటింగ్ పెట్టానని తెలిపారు. ఆ సమయంలో కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అవసరమైతే రైలు కింద తలపెట్టి చచ్చిపోతా కానీ కాంగ్రెస్‌లో చేరనని అన్నాడని గుర్తుచేశారు. మరి ఇవాళ ఎవరి అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లోకి వెళ్లావని కృష్ణమోహన్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమా? నీ సొంత అభివృద్ధి కోసమా? ఎందుకు పార్టీ మారవని నిలదీశారు. ఈ 22 నెలల్లో గద్వాలలో ఏం అభివృద్ధి జరిగిందని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గద్వాలకు కొత్తగా ఒక్క రూపాయి అయినా మంజూరయ్యిందా అని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు అని చెప్పి అరచేతిలో స్వర్గం చూపించారని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నెన్నో మాటలు చెప్పారని పేర్కొన్నారు. కేసీఆర్ రైతుబంధు 10 వేలు ఇస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 15 వేలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. మరి 15 వేలు వస్తున్నాయా అని ప్రజలను ప్రశ్నించారు. రైతుబంధు 15 వేలు వస్తుందని కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మారాడా అని మండిపడ్డారు. కేసీఆర్ 2 వేలు పెన్షన్ ఇస్తే.. నేను రూ.4వేలు ఇస్తానని చెప్పారని తెలిపారు. మరి 4వేల పెన్షన్ వస్తుందని పార్టీ మారాడా అని ప్రశ్నించారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద లక్ష రూపాయలు ఇస్తుంటే, నేను మీద నుంచి తులం బంగారం ఇస్తానని అన్నారని తెలిపారు. మరి తులం బంగారం వస్తుందా అని ప్రశ్నించారు. తులం బంగారం కోసం పార్టీ మారాడా అని ప్రశ్నించారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

(మొదటి తరువాయి)

ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు- నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.


## ఎక్సైజ్ సిబ్బంది సమర్ధంగా విధులు నిర్వహించాలి

(మొదటి తరువాయి)

ఎస్టీఎఫ్ టీమ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎక్సైజ్‌శాఖ పట్టు-కున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్‌ను పట్టు-కున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.హైదరాబాద్‌లోని అబ్కారీ భవన్లో రాష్ట్ర అబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు.

## సోషల్ వెల్ఫేర్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉప్పు సత్యనారాయణ ఘన విజయం...

(మొదటి తరువాయి)




ఘన విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా యు.అరవింద్ కుమార్, కోశాధికారిగా కె.జీవన్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా టీఎన్జీవో హైదరాబాద్ శాఖ అధ్యక్షులు కె.శ్రీకాంత్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా అసోసియేట్ ప్రెసిడెంట్ మెట్టు నాగిరెడ్డి వ్యవహరించగా, సహాయకులుగా భరత్, రాజు ఉన్నారు. ప్రశాంతంగా, సానుకూల వాతావరణంలో ఎన్నికలు జరగడం విశేషం. ఇదిలా ఉండగా మిగతా కార్యవర్గం అసోసియేట్ అధ్యక్షునిగా హెచ్.రాజీవ్ రాజు, ఉమెన్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలుగా శ్రీమతి కె.లత, ఉపాధ్యక్షులుగా ఈ.వెంకటేష్, సంపత్ కుమార్, శశికళ, సంయుక్త కార్యదర్శులుగా సంతోష్, జ్యోతి, బి.లక్ష్మయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.సంజీవ, పబ్లిసిటీ సెక్రటరీగా డి.గోపాల్ కార్యవర్గ సభ్యులుగా ఎన్.చంద్రశేఖర్, కవిత, రమేష్, హైమావతి ఎన్నికయ్యారు.

## భారత్,చైనాలపై టారిఫ్ విధించండి

(మొదటి తరువాయి)

విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యా (షశ)పై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనా లపై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు- తెలుస్తోంది. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలు కూడా సిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాల ముందుపెట్టడం గమనార్హం.

## మణిపూర్‌లో ఇప్పుడా పర్యటించేది

(మొదటి తరువాయి)

ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది.

## కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

(మొదటి తరువాయి)

సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. -ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని -ట్రైబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీ-ఎంసీల నీటిని అందుబాటు-లో ఉంచడంతో పాటు- ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా -ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీ-ఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా -ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

## జపాన్‌లో కొత్త రికార్డు

(మొదటి తరువాయి)

తక్కువగా ఉన్నది.జపాన్ నివేదికల ప్రకారం.. ఆదేశంలో జీవిస్తున్న అత్యంత వృద్ధ వ్యక్తి వయసు 114 ఏళ్లు. యమటోకరియామాకు చెందిన ఆ మహిళను షిగికో కగ్వాగా గుర్తించారు. నారా సిటీకి శివారు ప్రాంతంలో ఇది ఉన్నది. జపాన్ లెక్కల ప్రకారం అత్యంత వృద్ధ మగ వ్యక్తిని కియోటకా మిజునోగా గుర్తించారు. ఆయన వయసు 111 ఏళ్లు. ఇవాటా అతని స్వస్థలం.ఆరోగ్యశాఖ మంత్రి తకమారో ఫుఖోకా ఈ నేపథ్యంలో వృద్ధులకు కంగ్రాట్స్ చెప్పారు. 87,784 మంది మహిళలు, 11,979 మంది వృద్ధ పురుష జనాభా ఉన్నట్లు మంత్రి తెలిపారు.సమాజ అభివృద్ధికి సహకరించిన వారికి ధన్యవాదులు చెబతున్నట్లు వెల్లడించారు. జపాన్‌లో సెప్టెంబర్ 15వ తేదీన వృద్ధ దినోత్సవం జరుపుతున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నుంచి ఆ వృద్ధులకు ఓ లేఖ, సిల్వర్ కప్ అందిస్తారు. ఈ ఏడాది 52,310 మంది పురస్కారానికి ఎంపికయ్యారు. 1963లో శతాధిక వృద్ధులను లెక్కింపు చేయడం మొదలుపెట్టారు. ఆ సమయంలో 153 మంది వందేళ్లు దాటిన వాళ్లు ఉన్నారు. 1981లో ఆ సంఖ్య వెయ్యి దాటింది. 1998 నాటికి ఆ సంఖ్య పది వేలకు చేరుకున్నది. జపాన్‌లో ఓబెసిటీ కేసులు తక్కువ. రెడ్ మీట్ తక్కువగా తింటారు. ఎక్కువగా చేపలు, కూరగాయలు తింటారు. జపాన్ మహిళల్లో ఓబెసిటీ కేసులు మరీ మరీ తక్కువ. దాని వల్లే అక్కడ మహిళల్లో జీవిత కాలం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగితా ప్రపంచ దేశాలన్నీ తమ డైయిట్‌లో షుగర్, ఉప్పుకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా.. జపాన్ మాత్రం భిన్నంగా ముందుకెళ్లింది. ఉప్పును తగ్గించి తీసుకోవాలని జపాన్‌లో ప్రచారం చేశారు. కేవలం ఆహారం మాత్రమే కాదు.. జీవితంలో యాక్టివ్‌గా ఉండేందు.. ఎక్కువగా వాకింగ్ చేస్తారు. ప్రజా రవాణా వ్యవస్థ మీద ఎక్కువగా ఆధారపడుతారు. రేడియో తైసో అనే ఓ గ్రూపు ఎక్సర్‌సైజ్‌ను దేశం మొత్తం ఓ మూడు నిమిషాల పాటు ప్రసారం చేస్తారు. ఆ సమయంలో ప్రజలు ఈ గ్రూపు యాక్టివిటీలో పాల్గొంటారు.జపాన్ వృద్ధ జనాభా లెక్కల్లో కొంత అవకతవకలు ఉన్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఫ్యామిలీ రిజిస్ట్రీల ప్రకారం జపాన్‌లో 2010 నాటికే సుమారు రెండున్నర లక్షల మంది శతాధిక వృద్ధులు ఉంటారని అంచనా వేస్తున్నారు. కానీ వాళ్లు పెన్షన్ కోసం తప్పుడు లెక్కలు చూపి ఉంటారని కొందరు భావిస్తున్నారు

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్

(మొదటి తరువాయి)

ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 2025 సెప్టెంబర్ 14, ఆదివారం





**మాసం -పక్షం**
భాద్రపద మాసం, కృష్ణ పక్షం
**తిథి**
అష్టమి: సెప్టెంబర్ 14 ఉదయం 5:04 వరకు
నవమి: సెప్టెంబర్ 14 సాయంత్రం 3:06
నుండి ప్రారంభం మరియు కొనసాగును
**నక్షత్రం**
రోహిణి: సెప్టెంబర్ 13 ఉదయం 10:11
సెప్టెంబర్ 14 ఉదయం 8:41
మృగశిర: సెప్టెంబర్ 14 ఉదయం 8:41
సెప్టెంబర్ 15 ఉదయం 7:31
**శుభ-సమయాలు**
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:47 - 12:35
**అశుభ / దుర్ముహూర్త / నిర్లక్ష్య సమయాలు**
రాహుకాలం: సాయంత్రం 4:44 - 6:15
యమగండం: మధ్యాహ్నం 12:11 - 1:42
వర్జ్యం: మధ్యాహ్నం 2:00 - 3:32
గులికా: సాయంత్రం 3:13- 4:44

# అక్కిర యాదయ్య కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం



**మహేశ్వరం, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన అక్కిర యాదయ్య గుండెపోటుతో ఇటీవల అకాల మరణం చెందాడు. గత 30 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీకి అంకితభావంతో సేవలందించిన యాదయ్య మరణం పార్టీకి తీరని లోటుగా మారిందని నాయకులు పేర్కొన్నారు. పార్టీ కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని తెలియజేస్తూ, మహేశ్వరం మండల అధ్యక్షుడు టి యాదేష్ ఆధ్వర్యంలో, మండల నాయకులు, గ్రామస్థాయి కార్యకర్తల సహకారంతో ప్రతి ఒక్కరితో మాట్లాడి, యాదయ్య కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు బసవ పాపాయిగౌడ్, జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి ఆయిలా యాదయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు కాసాని వెంకటేష్ గౌడ్, న్యాయవాది అశోక్, మాజీ ఎంపీటీసీ మద్ది రాంరెడ్డి, రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీరాములు యాదవ్, బి. శంకర్, కాసుల సురేష్, శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు బి. రఘుగౌడ్, ఆకుల ప్రకాష్, ఎం. శివకుమార్, ఎర్ర పాండు తదితరులు పాల్గొన్నారు. దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు యాదయ్య సేవలను స్మరించుకుంటూ, ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి 20 లక్షల విరాళం



**కొత్తూరు, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గాకు చెందిన జేపీ దర్గా ఎస్ కే పి రెడ్ మిక్స్ ఆర్ ఎంసి ప్లాంట్ యజమానులు సయ్యద్ ఖాజా పాషా మరియు ఆగిరు రవికుమార్ గుప్తా పేద విద్యార్థుల చదువుకు తమ వంతు సహాయంగా రూ.20 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఆర్థిక సహాయంగా చెక్కును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేశారు. పేద విద్యార్థుల శ్రేయస్సు కోసం కళాశాల నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జేపీ దర్గాకు చెందిన ఖాజా పాషా, రవికుమార్ గుప్తా లు పెద్ద ఎత్తున విరాళం అందించడం గర్వించదగ్గ విషయమని, మున్ముందు మరిన్ని దాతలు విద్యా అభివృద్ధికి ముందుకు రావాలని ఆకాంక్షించారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**ఆల్విన్ కాలనీ, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పంచమి కాలనీలో సుమారు నలభై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలి. రోడ్డును సమతలంగా లెవెలింగ్ చేసి, వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో పనులు పూర్తి చేయాలి" అని సంబంధిత అధికారులకు సూచించాడు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గణేషన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్యపుట్టినరోజు సందర్భంగా అభినందనలు తెలిపిన వివిధ సంఘాల సామాజిక సేవకులు

### కుష్టు రోగులకు సేవలు అందించిన రమేష్ కొడిచెర్ల ఆకుతోటపల్లి





**అమనగల్,సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్, కృష్ణన్న పుట్టినరోజు సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ ఆర్ కృష్ణయ్యకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా సామాజిక సేవ కులు రమేష్ కుడిచెర్ల ఆకుతోటపల్లి తన వంతు సేవ రూపంలో కూకట్పల్లిలో గల శివానంద రియాబులేషన్ సెంటర్లో ఉన్నటువంటి లెప్రేస్ కుష్టి వ్యాధిగ్రస్తులకు కటింగ్ సేవింగ్ చేస్తూ తన వితరణ బీసీ విద్యార్థుల ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం త్యాగం చేస్తున్న ఆర్ కృష్ణ ఎలాంటి ఉద్యమకారులు ఈ దేశానికి ఎంతో అవసరమని అలాంటి నాయకులు ఇంకా ఉద్భవించాలని వారి అడుగుజాడల్లో యువత ముందుకు రావాలని రమేష్ కుడిచర్ల ఆకుతోటపల్లి ఈ సందర్భంగా తెలియజేశారు తన సేవా కార్యక్రమాన్ని గుర్తించిన ప్రభుత్వం తనను అత్యంత విలువైన అవార్డులతో సత్కరించిందని నాలాగా నాయి బ్రాహ్మణ కులంలో అనేకమంది ముందుకు వచ్చి నిస్సహాయులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు, ఈ సేవ కార్యక్రమాన్ని అభినందిస్తూ లెప్రసి సభ్యులు ఆర్ కృష్ణయ్య కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రమేష్ కొడిచెర్ల ఆకుతోటపల్లికి అభినందనలు అందించారు.

# అంతర్జాతీయ చదరంగం రేటింగ్ సాధించిన విశృత్ రామ్‌కు ఘన సన్మానం



**ఎలిగేడు, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన చదరంగం క్రీడాకారుడు అక్కినపల్లి విశృత్ రామ్ గత నెల విజయవాడలో నిర్వహించిన అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్లో రేటింగ్ సాధించి ప్రతిభను చాటాడు. ఈ సందర్భంగా శనివారం ఎలిగేడు గ్రామంలో హైకోర్టు అడ్వకేట్ బుర్ర వీర స్వామి గౌడ్, రిటైర్డ్ ఎంఈఓ లచ్చయ్య చేతుల మీదుగా విశృత్ రామ్‌ను సన్మానించి మెమొంటో అందజేశారు. వారు మాట్లాడుతూ "చిన్న వయస్సులోనే అంతర్జాతీయ రేటింగ్ సాధించడం అభినందనీయమైన విషయం. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి గ్రాండ్ మాస్టర్ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు, ఎలిగేడు ప్రభుత్వ పాఠశాల మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ అడ్డగుంట తిరుపతి గౌడ్, కొమురవెల్లి వేణుగోపాల్, తాటిపల్లి సతీష్ బాబు, పురుషోత్తం, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ మార్పులకు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మానకొండూర్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి అధ్యక్షతన, జిల్లా ఉపాధ్యక్షుడు గంగిపల్లి మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి ఆధ్వర్యంలో, మండలంలోని రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం నిర్వహించారు. దేశంలో పేద మరియు మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూర్చేలా జీఎస్టీ స్లాబుల్లో మార్పులు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ**
"కేంద్రంలో మోడీ నాయకత్వంలో జరుగుతున్న సంస్కరణలు కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితమవకుండా, ప్రజాసంక్షేమం కోసం ఎంతటి ధైర్యాన్ని అయిన చేయడానికి సిద్ధంగా ఉన్నదని మరోసారి నిరూపితమైంది. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో జీఎస్టీ స్లాబుల్లో మార్పులు చేయడం ప్రభుత్వ ఖజానాకు కొంత నష్టం కలిగించినా, పేద మరియు మధ్య తరగతి ప్రజలకు పెరిగిన ధరల భారం తగ్గించేందుకు ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతుందని" పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు ఆర్థిక మాంద్యంతో పోరాడుతున్న తరుణంలో, ఇలాంటి నిర్ణయం సాహసపూరితంగా తీసుకోవడం అభినందనీయమని అన్నారు. పెన్నులు, నోటుబుక్స్, ఇన్సూరెన్స్ వంటి అవసరమైన వస్తువులపై జీఎస్టీ మినహాయింపు ఇవ్వడం ప్రజల కోసం తీసుకున్న మంచి నిర్ణయం అని అభిప్రాయపడ్డారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తుందని, ఈ నిర్ణయం ఆ దిశగా మరో అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్‌కు మానకొండూర్ మండల ప్రజల తరఫున, భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బొడ్డెమ్మ పండుగ

### ప్రకృతి ఆరాధనతో మహిళల సామూహిక స్ఫూర్తి



**ఎలిగేడు, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం బొడ్డెమ్మ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ఆరాధిస్తూ, స్త్రీల సామూహిక స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ పండుగలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "అమావాస్యకు తొమ్మిది రోజుల ముందు బొడ్డెమ్మను పూజించి, తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ఆ మరుసటి రోజు నుండి బతుకమ్మ పండుగ ప్రారంభమై, సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది" అని మహిళలు వివరించారు. "బొడ్డెమ్మ నుండి బతుకమ్మ వరకు తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

# నాగర్‌కర్నూల్‌లో తొలి ఉచిత స్పీచ్ & హియరింగ్ శిబిరం విజయవంతం

### ప్రశాంతి క్లినిక్ ఆధ్వర్యంలో వినికిడి మాటల సమస్యలపై నిపుణుల సేవలు








**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నగరంలో తొలిసారిగా ప్రశాంతి స్పీచ్ & హియరింగ్ క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత స్పీచ్ మరియు వినికిడి శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది. కోర్టు చౌరస్తా సమీపంలోని క్లినిక్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం కొనసాగింది. ఈ శిబిరంలో చెవుల వినికిడి సమస్యలు, మాటలలో ఆలస్యం, ఆటిజం, ఏడీహెచ్‌డీ, గొంతు సమస్యలు, డౌన్ సిండ్రోమ్ వంటి సమస్యలపై నిపుణులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, వైద్య సలహాలు అందించారు. అనేక మంది ప్రజలు శిబిరంలో పాల్గొని తమ సమస్యలపై నిపుణుల సూచనలు పొందారు. "ఇలాంటి శిబిరాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తాం. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే మా లక్ష్యం" అని క్లినిక్ ప్రతినిధి ప్రశాంతి కందుకూరి తెలిపారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు సుంకిరెడ్డి ఉచిత వైద్య శిబిరం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తూ, నిరంతరంగా ప్రజలకు సమాచారం అందించడంలో నిమగ్నమై ఉంటారు. ఈ క్రమంలో వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, వారి ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సంస్థ కార్యనిర్వాహక అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో ఆమనగల్, తలకొండపల్లి, మాడుగుల, కడ్తల్ మండలాలకు చెందిన దాదాపు 110 మంది జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు, సీబీపీ, క్రియాటినిన్, టోటల్ బిలిరుబిన్, డైరెక్ట్, ఇండైరెక్ట్ బిలిరుబిన్, కొలెస్ట్రాల్, కాల్షియం, హెచ్‌బీఏ1సి వంటి డయాగ్నొస్టిక్ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడ్డాయి. అనంతరం వారి రిపోర్టుల ఆధారంగా విశేష నిపుణులైన వైద్య బృందం వారి ఆరోగ్య సమస్యలపై తగిన సలహాలు, సూచనలు అందించింది. అదనంగా ఆర్గానిక్ హెల్త్ కిట్లు కూడా పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ**
"జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ముందువరుసలో ఉంటారు. వారి కృషి వల్ల చాలాసార్లు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం దొరకదు. అందుకే వారి ఆరోగ్యం, వారి కుటుంబ సంక్షేమం కోసం ఈ హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశాం. రేపు అనగా సెప్టెంబరు 14 ఆదివారం నాడు కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల జర్నలిస్టు మిత్రుల కోసం కూడా ఈ శిబిరం నిర్వహించనున్నాం. అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని తెలిపారు.

**జర్నలిస్టు మిత్రులు స్పందిస్తూ**
"మా వృత్తి కారణంగా మేము తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేకపోతున్నాం. మాకు, మా కుటుంబ సభ్యులకు ఈ అవకాశాన్ని కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరం జర్నలిస్టులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. మా కోసం ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, మల్లేష్ నాయక్, గణేష్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో 16న మెగా ఆరోగ్య శిబిరం

**తలకొండపల్లి, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఈనెల 16న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో మెగా హెల్త్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు కే గోవర్ధన్ రెడ్డి, పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, మధుమేహ పరీక్షలు, కంటి వైద్య సేవలు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, పరిసర గ్రామాలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు, గ్రామస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

## మాడుగులలో అనుమానాస్పద ట్రాక్టర్ పట్టివేత







**మాడుగుల, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండల కేంద్రంలో శనివారం ఉదయం 9:45 గంటలకు మాడుగుల పోలీసు సిబ్బంది గ్రామ శివారులో గస్తీ నిర్వహిస్తుండగా, గ్రామపంచాయతీ సమీపంలో ఒక ట్రాక్టర్ అనుమానాస్పదంగా కనిపించింది. వెంటనే ఆ ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా, ట్రాలీలో ఇసుక నింపబడి ఉండటాన్ని గుర్తించారు. ఈ సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. తదుపరి విచారణలో ట్రాక్టర్ యజమాని వివరాలు తెలుసుకోగా, అతని పేరు శివ, తండ్రి పేరు ముత్యం, మాడుగుల గ్రామ నివాసిగా గుర్తించారు. ట్రాక్టర్ ఇంజన్ నంబర్ TG07U9184, ట్రాలీ నంబర్ TG07U9170గా ఉండగా, ఈ ట్రాక్టర్‌ను కొన్ని రోజుల క్రితం తాటికొండ శ్రీశైలం వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. పారిపోయిన డ్రైవర్ పేరు ఎమ్మే భాష అని వెల్లడించారు. ఇసుకను మాడుగుల వాగు నుండి ఎటువంటి అధికార అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మాడుగుల పోలీసు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## మిలాద్-ఉన్-నబి సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణని కలిసిన ఆమనగల్లు యువకులు



**ఆమనగల్లు, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్-ఉన్-నబి సందర్భంగా ఆమనగల్ పట్టణంలో నిర్వహించే ర్యాలీలో పండుగను అందరూ కలిసి మెలిసి, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ లక్ష్మీనారాయణ సూచించాడు. ఈ సందర్భంగా ఆమనగల్ మైనార్టీ యువ నాయకులు మర్యాదపూర్వకంగా ఏసీపీ లక్ష్మీనారాయణను కలిసి సత్కరించారు. పండుగల సమయంలో శాంతి, ఐక్యత, సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అబ్దుల్ హఫీజ్, హైమద్, అసద్, సోయాబ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## చెస్ ఆడిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు



**హనుమకొండ, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హనుమకొండ జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్కు హాజరుకానుండటంతో, శనివారం హనుమకొండ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆయనను క్యాంపు కార్యాలయంలో అభినందించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**
"అంతర్జాతీయ స్థాయిలో హనుమకొండకు పేరు తీసుకురావడం గర్వకారణం. అశోక్ కుమార్ పాల్గొనబోయే సెమినార్ ద్వారా జిల్లాకు మంచి గుర్తింపు లభిస్తుంది" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ




**ఎలిగేడు, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సెప్టెంబర్ 20న ఫోటో ట్రేడ్ ఎక్స్పో హైదరాబాద్ లో జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా స్టేట్ లెవెల్ లో నూతన టెక్నాలజీ, డిజిటల్ మెలకువలు, ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లకు అందుబాటులో ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ ,కోశాధికారి అల్లం సతీష్, మండల అధ్యక్షులు ముంజంపల్లి శ్రావణ్, ఉపాధ్యక్షులు ముంజంపల్లి మహేందర్ ప్రధాన కార్యదర్శి వాకిటి సంతోష్ కుమార్, కోశాధికారి కొంక శ్రీనివాస్, మిగతా సభ్యులు కట్ల తిరుపతి, కట్ల మల్లేశం ,గజ్జల గణేష్ ,కవంపల్లి రాజశేఖర్, కొంక శ్రీధర్, ఉస కోయిల శివకుమార్, పల్లె పవన్, బొమ్మ నాగరాజు, కనుకుంట్ల రాజు, నల్ల మహేష్ ,విజయ్ కుమార్, గుండ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో వీడియో గ్రాఫర్ల సేవలు అభినందనీయం

### మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్.



**ఎలిగేడు, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సమాజంలో ప్రజల అభివృద్ధిలకు అనుగుణంగా ఫోటో వీడియో గ్రాఫర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని హైకోర్టు న్యాయవాది ఎలిగేడు మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ అన్నారు. ఎలిగేడు లో నూతనంగా ఎన్నికైన ఫోటో వీడియో గ్రాఫర్లను శనివారం వీరస్వామి గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువకులు ఫోటో వీడియో గ్రాఫర్ల వృత్తిని ఎంచుకొని స్వయం ఉపాధితో రాణిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కాలానుగుణంగా మారుతున్న డిజిటల్ పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంఘం మండల అధ్యక్షుడు ముంజంపల్లి శ్రావణ్, ఉపాధ్యక్షుడు ముంజంపల్లి మహేందర్, ప్రధాన కార్యదర్శి వాకిటి సంతోష్ కుమార్, కోశాధికారి కొంక శ్రీనివాస్ సీనియర్ ఫోటోగ్రాఫర్లు కట్ల మల్లేశం, కట్ల తిరుపతి లను శాలువాలు కప్పి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజశేఖర్, గణేష్, రాజు, శ్రీధర్, పవన్ ,శివ, తిరుపతి, విజయకుమార్, సాగర్, వెంకటేష్, కొమురయ్య, లింగమూర్తి ,మహేష్ ,సతీష్, రమేష్, శ్రావణ్ , రాము, వంశీ, సురేష్, శ్రీను, రాజేష్, ప్రశాంత్ ,నవీన్, నరేష్, రామకృష్ణ, దిలీప్, అజయ్ తదితరులు ఉన్నారు.

## ఇకనుంచి గ్రామాల్లోనే యూరియా పంపిణీ



**ఎలిగేడు, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల పరిధిలోని రైతులకు ఇకపై యూరియా కోసం పిఎసిఎస్ కేంద్రాల వద్ద బారులు తీరాల్సిన అవసరం లేకుండా, ప్రతి గ్రామానికి ఆ గ్రామంలోనే నేరుగా యూరియా పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, ఎలిగేడు పిఎసిఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో 270 యూరియా బస్తాలను నేరుగా రైతులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ'గ్రామాల వారీగా యూరియా సరఫరా చేయడం ద్వారా రైతులకు సమయసాపేక్షంగా ఎరువులు అందుతాయి. అధిక మోతాదులో యూరియా వాడితే పంటలకు తెగుళ్లు వచ్చే ప్రమాదం ఉంది. రైతులు దీనిని గమనించాలి" అని సూచించారు. నానో యూరియా ప్లస్ వాడకం వల్ల రైతులకు ఖర్చు తగ్గడమే కాకుండా, పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఇది పర్యావరణ మార్పులకు అనుగుణంగా పనిచేస్తుందని వివరించారు A. అనంతరం నానో యూరియా ప్లస్ వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ విక్రమ్, వ్యవసాయ విభాగం అధికారులు గణేష్, సురేష్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు



**కందుకూరు, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు సరిత మల్లేష్ యాదవ్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ, తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ సహా పలువురు నేతలు కిచ్చెన్న లక్ష్మారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన లక్ష్మారెడ్డి, మల్లేష్ యాదవ్ వద్దకు స్వయంగా వెళ్లి, ఆయన ఆర్థిక స్థితిగతులను పరిశీలించి, రంగారెడ్డి జిల్లా హౌసింగ్ శాఖ అధికారులకు సూచనలు పంపించారు. అర్హత కలిగిన మల్లేష్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, మల్లేష్ కుటుంబ సభ్యులు కేఎల్ఆర్‌కు మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ**
"ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో గ్రామస్థాయి కమిటీలే తుది నిర్ణయం తీసుకుంటాయి. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు, రేషన్ కార్డు, పింఛన్, సన్నబియ్యం, ఉచిత బస్సుప్రయాణం వంటి సంక్షేమ పథకాలు నిరంతరంగా అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని హామీ ఇచ్చారు.

# చింతపట్ల గ్రామ ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు





**యాచారం, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చింతపట్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పున్న రమేష్, వస్పరి మల్లేష్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై జిల్లా స్థాయి అవార్డులు అందుకున్నారు. పున్న రమేష్ గత 27 సంవత్సరాలుగా కందుకూరు, యాచారం, షాబాద్, మంచాల, కీసర మండలాల్లో ఉపాధ్యాయ సేవలందించి, ప్రస్తుతం మాడుగుల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ అందుగుల పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే మార్గంగా భావిస్తూ సేవలందిస్తున్నాడు. వస్పరి మల్లేష్ గత 15 సంవత్సరాలుగా యాచారం మండలంలోని UPS మొండి గౌరెల్లి, ప్రస్తుతం UPS తక్కళ్లపల్లి పాఠశాలలో SGT టీచర్‌గా విధులు నిర్వహిస్తూ, ఉపాధ్యాయ వృత్తిని దైవస్వరూపంగా భావిస్తూ అంకితభావంతో పనిచేస్తున్నాడు. వీరి సేవలను గుర్తించిన విద్యాశాఖ అధికారులు, సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ నెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు, MLC పట్నం మహేందర్, టీచర్ MLC AVN రెడ్డి, MLA మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా సుశీందర్ రావు చేతుల మీదుగా పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పున్న రమేష్, వస్పరి మల్లేష్‌లను మండల విద్యాధికారులు, తోటి ఉపాధ్యాయులు, చింతపట్ల గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ

**యాచారం, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండలంలోని చింతుల్ల గ్రామంలో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. సభను శాఖ కార్యదర్శి ఎంబి భగత్ అధ్యక్షతన నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుడు ఎం జె వినోద్ కుమార్ మాట్లాడుతూ**
"దేశంలో కష్టజీవుల రాజ్యం కోసం, సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన వీరుడు సీతారాం ఏచూరి. కార్మిక, కర్షక వర్గాల హక్కుల కోసం ప్రజాక్షేత్రంలో పోరాడిన ఉద్యమ కిరటం. చట్టసభల్లోనూ ప్రజల





హక్కుల కోసం గలమెత్తిన నాయకుడు. రాజ్యాంగ పరిరక్షణ కోసం నిలబడి, పాలకుల ఎత్తుగడలను చిత్తు చేసిన యోధుడు. మతోన్మాద శక్తులు దేశానికి ప్రమాదమని హెచ్చరించిన దూరదృష్టి గల నాయకుడు" అని కొనియాడారు. అంబానీ, ఆదానిలకు అందినంత దోశ పెడుతూ, ప్రభుత్వ ఆస్తులను పెట్టుబడిదారులకు కట్టబెడుతున్న విధానాలను విమర్శించారు. డీజిల్, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి అందించిన స్ఫూర్తితో కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో ఎంబి భగత్, ఎం కుమార్, మస్కు రవీందర్, బి. భూషణ్, కుమార్ యాదగిరి, కె. ఎన్. రవికుమార్, అనిల్, వంశి, ఏ. సురేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రజాపా లనలో ప్రజలకు పలు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందిస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని, అబ్దుల్లాపూర్ మెట్, కావాడిపల్లి,చిన్న రావిరాల, ఇనామ్ గూడా, మజీద్ పూర్ గ్రామాల్లో శనివారం సుమారు 88 లక్షల 50 వేల రూపాయల వ్యయం తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,



ప్రారంభోత్సవాలు చేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి . ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 వంట గ్యాస్ సిలిండర్ సరఫరా అమలు చేస్తున్నామన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదలకు సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు.స్థానిక ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# వరద బాధితులకు అండగా సర్దార్ రవీందర్ సింగ్


### బీదర్ గురుద్వారా కమిటీ తరపున కామారెడ్డికి 50 వేల సహాయం



**కరీంనగర్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణలో ఇటీవల సంభవించిన వరద బీభత్సానికి గురైన కామారెడ్డి జిల్లాలోని బాధితులకు ?50 వేల ఆర్థిక సహాయాన్ని బీదర్ గురునానక్ గురుద్వారా కమిటీ తరపున అందజేశారు. మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ స్వయంగా ఆర్థిక చెక్కులను పంపిణీ చేశారు. బాధితులకు అండగా ఎల్లవేళలా ఉంటాం" అని ఆయన హామీ ఇచ్చారు. గురుద్వారా కమిటీ కీలక నిర్ణయం తీసుకొని సహాయ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్బీర్ సింగ్ సందు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

### బతుకమ్మ -దాండియా సంబురాలకు ప్రత్యేక ఏర్పాట్లు: వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని ప్రజా కార్యాలయంలో దుర్గాదేవి నవరాత్రోత్సవాల నిర్వహణపై సమావేశం జరిగింది. 'తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ, దాండియా కార్యక్రమాలను వైభవంగా నిర్వహిద్దాం. దుర్గామాతను ప్రతిష్ఠించి, దసరా వేడుకలను ఘనంగా జరిపేందుకు కలిసికట్టుగా పనిచేయాలి" అని రాజేందర్ రావు పిలుపునిచ్చారు. మహిళల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఆకుల నర్సన్న, ఆకుల ప్రకాష్, ఆర్ష మల్లేశం, కోటగిరి భూమా గౌడ్, గంట శ్రీనివాస్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, మూల రవీందర్ రెడ్డి, పిట్టల రవీందర్ తదితరులు హాజరయ్యారు.

# అభివృద్ధి పథకాలనురి ప్రజలలోకి తీసుకెళ్లండి

### - అనిత హరినాథ్ రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండల పరిధిలోన గట్టుపల్లిలోని కేసీఆర్ రిసార్ట్‌లో డాక్టర్ తీగల అనిత రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా అనిత హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ**
"ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత. పార్టీని బలోపేతం చేయాలంటే, ప్రతి నాయకుడు సమన్వయంతో పనిచేయాలి. స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చింది. అంతేకాకుండా, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజులపల్లి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ త్రాగునీటికి అంతరయం





**దేవరకొండ,సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇటీవల కురిసిన భారీ వర్షం లకు డిండి మండలం కందుకూరు వాగు లో నీటి ప్రవాహం ఎక్కువ రావడం వలన మిషన్ భగీరథ 400 డిఐ లైన్ రిపేర్ వచ్చిందివాగు లో నీటి ప్రభావం ఎక్కువ ఉండటం వలన రిపేర్ చెయ్యటం కుదరట్లేదు నీటి ప్రభావం తగ్గిన తర్వాత రిపేర్ పనులు ప్రారంభిస్తామని,అందువల్ల బట్లపల్లి ( లింగోటం)70 ఎం ఎల్ డి డబ్లు టిపి కింద సరఫరా అయ్యే చందంపేట మండలం 54 గ్రామాలకు, నేరేడుగొమ్ము మండలం 11 గ్రామాలకు, గుండ్లపల్లి మండలం 24 గ్రామాలకు ,దేవరకొండ మండలం 13కి మొత్తం102 గ్రామాలకుత్రాగునీటి సప్లై కి అంతరాయము కలుగుతుంది మరమ్మత్తులకి 3 రోజులు సమయం పడుతుంది కావున తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు నీటి సరఫరా మార్గం చూసుకోవాల్సింది గా మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ సాయి వివేక్ తెలిపారు.

# చిప్పల శ్రీధర్‌ను అభినందించిన దానగల్ల యాదగిరి



**బోడుప్పల్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ నివాసితులు శనివారం 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు దానగల్ల అనిత యాదగిరిని మర్యాదపూర్వకంగా కలిశారు.

**ఈ సందర్భంగా దానగల్ల యాదగిరి మాట్లాడుతూ**
"తన డివిజన్‌లో ప్రజలు ఎప్పుడూ అభివృద్ధి చెందాలని కోరుకుంటాను. ప్రతిభ ఏ ఒక్కరి సొంతం కాదు. వైకల్యం శరీరానికి మాత్రమే, తెలివితేటలకు కాదు. గత సంవత్సరం చిప్పల శ్రీధర్‌ను డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షుడిగా నియమించాం. 90 శాతం అభివృద్ధి పనులు నా సహకారంతో పూర్తయ్యాయి. ఇప్పుడు పత్రిక రంగంలోకి రిపోర్టర్‌గా బాధ్యతలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉంది. సమాజానికి ఉపయోగపడే వార్తలు రాయాలని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ అధ్యక్షుడు గోపురాములు, డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అన్నందాసు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి తుక్కోజి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో 9180 కేసులు పరిష్కారమయ్యాయి




**వనపర్తి,సెప్టెంబర్ 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి టౌన్ లో మరియు ఆత్మకూరు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవధికార సంస్థ చైర్ పర్సన్ ఎం.ఆర్ సునీత మాట్లాడుతూ జిల్లాలో వివిధ కోర్టులలో సివిల్ కేసులు 26, క్రిమినల్ కేసులు 2624, ప్రీ లిటిగేషన్ కేసులు 6530 మొత్తం 9180 కేసులు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని, సీనియర్ సివిల్ జడ్జ్ జి కలర్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ టి కార్తీక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీలత, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. అశ్విని, సీనియర్ న్యాయవాదులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# యూరియా కొరత తీర్చకుంటే ఆందోళన బాట: సిపిఐ



**వనపర్తి,సెప్టెంబర్13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లాలో యూరియా కొరత తీర్చకుంటే సిపిఐ రైతులకు మద్దతుగా ఆందోళన బాట పడుతుందని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ హెచ్చరించారు. శనివారం సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన యూరియా సకాలంలో విడుదల చేయకపోవటమే కారణమన్నారు. కానీ కాంగ్రెస్ బిజెపి ఆధిపత్య పోరాటంలో రైతులు నష్టపోతారని గుర్తించాలన్నారు. కేటాయించిన యూరియా మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలన్నారు. వనపర్తి జిల్లా పానగల్, ఆత్మకూరు, గోపాల్పేట, గణపురం మండలంలో రైతులు రోడ్డెక్కారని గుర్తు చేశారు. పిఎసిఎస్ లు ప్రైవేట్ షాపుల వద్ద రైతుల క్యూలు కనిపిస్తూనే ఉన్నాయన్నారు. సకాలంలో యూరియా వేయకపోతే పైరు పెరగక దిగుబడి రాదని రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు. తగినంత యూరియా రైతులకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వరి పైరుకు అవసరానికి మించి యూరియా వాడుతున్నారని ప్రభుత్వం ప్రచారం చేస్తుందని రైతులకు అవగాహన మాత్రం కల్పించడం లేదన్నారు. తగినంత మోతాదు వాడేట్లుగా చైతన్యం చేయాలన్నారు. సమస్య పరిష్కరించకపోతే సిపిఐ ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్, సి.ఎన్ శెట్టి, వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ జీఎస్టీ సదస్సులో ఎటువంటి ప్రోటోకాల్ తప్పిదం లేదు

### బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్

**గజ్వేల్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప టెంపుల్ ఫంక్షన్ హాల్‌లో నిన్న నిర్వహించిన జీఎస్టీ అవగాహన సదస్సుపై ప్రోటోకాల్ తప్పిదం జరిగిందని కొంతమంది నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ ఖండించారు.



**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**
"సదస్సు మున్సిపాలిటీ పరిధిలో జరిగినందున, ప్రోటోకాల్ ప్రకారం మున్సిపాలిటీ అధ్యక్షుడు వరకు మాత్రమే ఆహ్వానం ఉంటుంది. కానీ బీఆర్ఎస్ కోవర్టు వ్యవహరిస్తున్న నవీన్ అలియాస్ ఢిల్లీ అనే వ్యక్తి మద్యం సేవించి ఫంక్షన్ హాల్ వద్దకు వచ్చి అలజడి సృష్టించడం, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఫ్లెక్సీలను చించడం తీవ్రంగా ఖండించదగిన చర్య" అని పేర్కొన్నారు. 'బీజేపీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉంటారు. కానీ పార్టీ పేరుతో పబ్బం గడుపుతున్న ఆకతాయి వ్యక్తులపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. గజ్వేల్‌లో బీజేపీని అహర్నిశలు శ్రమించి ఈ స్థాయికి తీసుకువచ్చిన మమ్ములను బద్నాం చేయాలని చూస్తున్న దుర్మార్గులకు ఖబర్దార్ చెబుతున్నాం. గజ్వేల్‌లో బీజేపీ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు" అని స్పష్టం చేశారు.

# కరాటే ఛాంపియన్షిప్ ట్రోఫీ ఆవిష్కరణ



**కరీంనగర్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ రేకుర్తి శ్రీ మహాలక్ష్మి గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించనున్న సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ప్రారంభానికి వెలిచాల రాజేందర్ రావుకు నిర్వాహకులు ఆహ్వానం అందించారు. కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో ట్రోఫీని ఆవిష్కరించిన రాజేందర్ రావు, ప్రారంభ కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు.

# శిశుమందిర్ విద్యే మా స్థిరతకు బాట

### - గర్రెపేల్లి అరుణ్ కుమార్



**జమ్మికుంట, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థి గర్రెపేల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ "విద్యతోపాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడిన శిశుమందిర్ విద్యే మాకు ఆదర్శం. వ్యాపారంలో, ఉద్యోగాల్లో, విదేశాల్లో స్థిరపడగలిగిన కారణం అదే" అని పేర్కొన్నారు.విద్యార్థులను చూసిన ఆచార్యులు ఆనందభాష్పాలతో స్పందించారని విద్యారణవాస అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్కలపల్లి రాజేశ్వరరావు, గందె శ్రీనివాస్ రాధిక, తెల్లా రాజమౌళి, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, దాసరి రవీందర్, ముక్క జితేందర్ గుప్తా, ఆకుల రాజయ్య, బచ్చు శివకుమార్, డింగిరి రవికుమార్, గుడికందుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో నూతన రహదారి పనుల పరిశీలన

### ప్రజా అవసరాలే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**రామగుండం, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎంఆర్ఓ కార్యాలయం నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు నిర్మాణం జరుగుతున్న రహదారి పనులను ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరిశీలించారు. పనుల నాణ్యత, వేగం, ప్రజలకు కలిగే సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రవాణా సౌలభ్యం, ప్రాంతీయ అభివృద్ధికి ఈ రహదారి ఉపయోగకరమని పేర్కొన్నారు.ఆర్ అండ్ బీ, మున్సిపల్, అటవీ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. స్థానికులు అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వెయ్యి స్తంభాల ఆలయంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు ముందస్తు అనుమతులు



**హనుమకొండ, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హనుమకొండలోని రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో ఈ నెల 22 నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలోని మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పురావస్తు శాఖ అధికారులను కోరారు.ప్రతి ఏడాది లక్షలాది భక్తులు అమ్మవారిని దర్శించేందుకు వేయి స్తంభాల ఆలయానికి చేరుకుంటారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా, ఆలయ ప్రాంగణంలోనే విగ్రహ ప్రతిష్ఠతో పాటు రాత్రి 9 గంటల వరకు దర్శనాలకు అదనపు సమయం కల్పించాలని ఎంపీ అభ్యర్థించారు.ఈ మేరకు పురావస్తు శాఖ అధికారులు ఎంపీ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించి, ఈ ఏడాది ముందస్తుగానే అనుమతులు మంజూరు చేశారు. దీంతో భక్తులు మరింత సౌకర్యంగా దర్శనం చేసుకుని, పూజా కార్యక్రమాల్లో పాల్గొనగలరని ఎంపీ పేర్కొన్నారు.

# మహిళా ఉద్యోగిని వేధింపుల కేసులో తహసీల్దార్ రవీందర్ అరెస్ట్


పెగడపల్లి తహసీల్దార్ రవీందర్

**పెగడపల్లి, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల తహసీల్దార్ రవీందర్పై మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధించిన కేసులో జగిత్యాల పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వే విధుల్లో కలిసి పనిచేసిన మహిళా ఉద్యోగికి వాట్సాప్‌లో అసభ్యకరమైన సందేశాలు, అనవసర కాల్స్ చేసి వేధించాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు చేస్తుందన్న విషయం తెలుసుకున్న రవీందర్, మరో తహసీల్దార్ ద్వారా రాజీ కుదుర్చుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం.పట్టణ సీఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, రవీందర్‌ను అరెస్ట్ చేసి నేరుగా రిమాండ్‌కు తరలించారు.

# మహిళల రక్షణే ప్రధాన లక్ష్యం



**రామగుండం, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల షీ టీమ్స్ మహిళల రక్షణ కోసం చురుకుగా పనిచేస్తున్నాయి. డీసీపీ ఎగ్గడి భాస్కర్ నేతృత్వంలో శనివారం డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్ సిబ్బందితో పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.
**ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ**
"బాధిత మహిళలకు పోలీస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయి. హాట్ స్పాట్స్‌ను ప్రతిరోజూ సందర్శించి, ఈవ్ టీజర్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి. స్కూళ్లు, కళాశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి" అని సూచించారు . ఈ సంవత్సరం ఆగస్టు వరకు మంచిర్యాల జోన్ షీ టీమ్స్‌కు 114 ఫిర్యాదులు అందగా, వాటిలో 18 క్రిమినల్ కేసులు, 7 పెట్టి కేసులు నమోదు కాగా, 89 మందికి కౌన్సెలింగ్ మరియు వార్నింగ్ ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

# చామనపల్లిలో చొక్కారావు విగ్రహానికి సీపీఐ కృషి

**కరీంనగర్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చామనపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చొక్కారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సీపీఐ జిల్లా సమితి కృషి చేస్తుందని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జెండా ఆవిష్కరణ, చొక్కారావు చిత్రపటానికి పూలమాల సమర్పణ జరిగింది. "1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్టేట్ భారతదేశంలో విలీనమై స్వాతంత్ర్యం రావడానికి చొక్కారావు వంటి నాయకుల పోరాటమే కారణం" అని శ్రీనివాస్ పేర్కొన్నారు.చొక్కారావు నుస్తులాపూర్ ఎమ్మెల్యేగా సేవలందిస్తూ పేదల సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.కార్యక్రమంలో కసిరెడ్డి సురేందర్




రెడ్డి, కటిక రెడ్డి, బుచ్చన్న యాదవ్, మెరుగు కొమురయ్య, బొగొండ అయిలయ్య, నెల్లి రాజేశం, నాంపెల్లి రాజు, రాజమల్లు, చెన్నయ్య, బాబు, మల్లయ్య, కిష్టారెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**మంథని, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంథని నియోజకవర్గంలోని సురాయపల్లి గ్రామానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా రూ.10 లక్షలు మంజూరై, సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ పనులకు శనివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిధులు రాష్ట్ర ఐటీ, ఈసీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సూచన మేరకు మంజూరయ్యాయి. కార్యక్రమంలో శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులకు ప్రారంభం ఇచ్చారు. అనంతరం జరిగిన సభలో మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేష్, మాజీ సర్పంచ్ కర్ణ కృష్ణ, మాజీ వార్డ్ సభ్యుడు ఎరుకల సురేష్ మాట్లాడుతూ "గత పదేళ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించి నియోజకవర్గ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసింది. ఇందిరాగాంధీ ప్రజారాజ్యం ఏర్పడిన తర్వాతే మంథనికి అభివృద్ధి దిశగా శ్రీధర్ బాబు, శ్రీను బాబు నాయకత్వంలో మార్పు వచ్చింది. మంథని నియోజకవర్గానికి రూ.10 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్



నిధులు తీసుకురావడం అభినందనీయం" అని పేర్కొన్నారు. "పేద ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడంలో దుద్దిళ్ల కుటుంబం ముందుంటోంది. అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పుకునే కొందరు నాయకులు, వాస్తవంగా ఏమీ చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు" అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జంజర్ల మల్లేష్, యూత్ అధ్యక్షుడు చంద్ర విజయ్, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, మాజీ ఎంపీటీసీ భీముని వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఆర్ల నాగరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం. ఓదెలు, సోషల్ మీడియా చైర్మన్ ఆరెల్లి కిరణ్ గౌడ్, జంజర్ల రాజు, జంజర్ల గట్టయ్య, కోరవేణి కృష్ణ, ఆర్ల నారాయణ, ఆర్ల జ్ఞాని, బీసీ సెల్ అధ్యక్షుడు ఆయిలీ శ్రీనివాస్, చెరుకు తోట రమేష్, జంజర్ల చిన్న మల్లయ్య, పార్ల లింగయ్య, రావుల నగేష్, ఆర్ల కార్తీక్, జంజర్ల అమరేందర్, నారమళ్ళ రాజకుమార్, కొండ రాజయ్య, ఆరెల్లి వరుణ్ గౌడ్, ఆర్ల మారుతి, బొద్దుల శ్రీనివాస్, తిరుపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2027 గోదావరి పుష్కరాలకు ఇప్పటినుంచే ఏర్పాట్లు ప్రారంభించండి: మంత్రి వివేక్



**చెన్నూర్ సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
2027లో జరగబోయే గోదావరి పుష్కరాల కోసం ఇప్పటినుంచే ఏర్పాట్లు ప్రారంభించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. చెన్నూర్ గోదావరి తీరం పరిసరాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్తో కలిసి పరిశీలించిన మంత్రి, పార్కింగ్ స్థలాలు, తాగునీరు, స్టాళ్లు వంటి మౌలిక సదుపాయాల ప్రణాళికను తక్షణమే సమర్పించాలని సూచించారు. ఈసారి పుష్కరాలకు పది లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, అంచనాతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అవినాష్‌కు ఘన సన్మానం



**కరీంనగర్, సెప్టెంబర్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా తెలుగు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ మర్రి అవినాష్ పటేల్ను జమ్మికుంట మండల మున్నూరు కాపు సంఘం సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. పేద విద్యార్థులకు విద్య అందిస్తూ, సామాజిక సేవలతో పాటు 'తండ్లాట' కవితా సంకలనం వెలువరించిన అవినాష్‌పై నాయకులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో కడెం జనార్ధన్, ఆకుల రాజేందర్, పొనుగంటి సంపత్ కుమార్, ఆకుల పోచయ్య, పొనగంటి రవికుమార్, ఊడుగుల మహేందర్, పొనగంటి సందీప్, సిరియాల విజయ్, ఆకుల రాము, ఆకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన మట్టి ఇల్లు

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన జేరిపోతుల రాజు మట్టి ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కూలిపోయింది. గోడలు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. అయితే, రాజు కుటుంబం అదే కూలిన ఇంటిలోనే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ జీవనం సాగిస్తున్నది. ఈ నేపథ్యంలో జేరిపోతుల రాజు మాట్లాడుతూ, "మా కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని రెండో విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నాను" అని వేదన వ్యక్తం చేశారు.


## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కడ్తల్,సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నిరుపేద చంద్రు బావోజీ మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు నేనావత్ నర్సింహా నాయక్ . పల్లె చెల్క తండ కు చెందిన బావోజి విస్లావత్ చంద్రు బావోజి ఇటీవలి మృతి చెందారు. ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పల్లె చెల్క తండ కు చెందిన నేనావత్ నర్సింహా నాయక్ తదితరులు. ఈ సంధ్భంగా రూ.10, 000 వెలు ఒక క్వింట బియ్యం చంద్రు బావోజీ కుటుంబ సభ్యుల కు నేనావత్ నర్సింహా నాయక్ అందజేశారు . ఈ కార్యక్రమంలో చంద్రు బావోజీ కుటుంబసభ్యులు నాయక్ బాలు, మాజీ సర్పంచ్ లోకేష్ , ఖర్భరీ పుల్య, శ్రీను నాయక్, దీప్ల నాయక్, బిచ్య నాయక్,మాన్య నాయక్, రమేష్ నాయక్,పాండు నాయక్, రవి నాయక్ పాషా నాయక్ ,తండా పెద్దలు తదితరులు ఉన్నారు.

## చెంచుపల్లిలో బీటీ రోడ్డు, రేషన్ కార్డుల పంపిణీ

**ఇందిరమ్మ ఇళ్లకు హామీ: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**



**భూపాలపల్లి, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తపల్లిగోరి మండలం చెంచుపల్లి గ్రామంలో ?143 లక్షలతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం 16 మంది అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వ భూమిలో నిర్మించి అర్హులకు అందిస్తాను" అని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డుల కోసం ప్రజలు తిప్పబడినప్పటికీ ఒక్క కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం, బ్యాంకు రుణాలు, పెట్రోల్ బంక్ ఓనర్‌షిప్ వంటి పథకాల ద్వారా అభివృద్ధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో అమరవీరుల వర్ధంతి

**సాయుధ పోరాట వారోత్సవాలకు సిద్ధమవుతున్న సీపీఐ**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల భాగంగా ఈనెల 15న చిగురుమామిడి మండలంలోని ఇందుర్తిలో అమరవీరుల వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరవుతారు. గునుకుల జనార్దన్ రెడ్డి, ముస్కు రాజిరెడ్డి, కూన ముత్తయ్య తదితర అమరవీరులకు నివాళు లర్పించనున్నారు. అనంతరం గాగిరెడ్డిపల్లి, సుందరగిరి, చిగురుమామిడి, రేకొండ, బొమ్మనపల్లి గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి, మందాపూర్ వద్ద అనభేరి ప్రభాకర్ రావు సహా మరికొందరు అమరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పిస్తారు. వారోత్సవాలను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి



**,రామగిరి. సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగిరి: బేగంపేట గ్రామానికి చెందిన మారగొని రాజబాబు గౌడ్ (57) కొద్ది సేపటి క్రితం గుండె పోటు మృతి చెందారు. బేగంపేట నుంచి సెంటినరీ కాలనీ కి ఈవినింగ్ వాక్ కోసం వచ్చిన ఆయన అస్వస్థతకు లోనై మృతి చెందారు.

## సింగరేణి నష్టానికి కార్మిక సంఘాలే కారణం క్షమాపణ చెప్పాలి

**కోల్ మైన్స్ కార్మిక సంఘం**



**రామగుండం, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బొగ్గు గనుల వేలంపాటను అడ్డుకున్న కార్మిక సంఘాలు సింగరేణి సంస్థకు 60 వేల కోట్ల నష్టం కలిగించాయని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (ఏబీకేఎంఎస్–బీఎంఎస్) ఆరోపించింది. రాజకీయ ప్రేరణతో వ్యవహరించిన టీబీజీకేఎస్, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ సంఘాలు తమ పార్టీల ప్రయోజనాల కోసం కార్మికులను తప్పుదోవ పట్టించాయని విమర్శించింది. 2021లో బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి నేతృత్వంలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి మెమొరాండం సమర్పించగా, "వేలంపాటలో పాల్గొంటే గనులు సింగరేణికే వస్తాయి" అని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, సింగరేణి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం ముందడుగు వేసిన తీరు శ్లాఘనీయమని అభిప్రాయపడ్డారు. వేలంపాటలో పాల్గొనకపోతే సంస్థ మనుగడ సంకటంలో పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలు రాజకీయాలకన్నా కార్మికుల శ్రేయస్సును ప్రాధాన్యంగా తీసుకొని, సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. గతంలో చేసిన తప్పులకు కార్మికుల ముందు క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి పిన్నమనేని వేణుగోపాల్ రావు, కేంద్ర ప్రధాన కార్యదర్శి మాదాసి రవీందర్, ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, బ్రాంచ్ కార్యదర్శి రౌత్ రమేష్ తదితులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం

**లోక్ అదాలత్‌లో రాజీతోనే గెలుపు: జిల్లా జడ్జి సునిత కుంచాల**



**మంథని, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం ఇరువురు కక్షిదారులకు గెలుపు" అని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాల అన్నారు. మంథని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాజీమార్గం ద్వారా సమస్యలు స్నేహపూర్వకంగా పరిష్కారమవుతాయని, కోర్టు సమయం, ఖర్చు కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వి. భవాని, ఎ. సుదారాణి, అనురాధ, బి. సురేష్, మడత రమేష్, హరి బాబు, కుమార స్వామి తదితర అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం లేక స్ట్రక్చర్ సమావేశం బహిష్కరణ



**రామగుండం, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సింగరేణి యాజమాన్యం ఒప్పుకున్న కార్మిక సమస్యలపై సర్క్యులర్‌లు జారీ చేయకపోవడంతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించామని ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తెలిపారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఆర్జీ వన్ బ్రాంచి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.‘సమస్యలు పరిష్కరించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెకు పిలుపునిస్తాం. కార్మికుల అండతో పోరాటాలు చేసి హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసికే ఉంది” అని స్పష్టం చేశారు. ఐఎన్టీయుసి యాజమాన్యాన్ని తప్పుదోవ పట్టిస్తూ, ఏఐటియుసిని బద్నాం చేస్తోందని ఆరోపించారు.ఆరెల్లి పోషం, గుర్రం ప్రభుదాస్, దాసరి శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఏవిఎస్ ప్రకాశ్, నేరెళ్ళ సదయ్య, చెప్యాల మహేందర్ రావు, ఎర్రగొల్ల చేరాలు, రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ చౌక్ వద్ద బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, “బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా 50 ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, జీవోలు వంటి అనేక పథకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారు” అని కొనియాడారు.గున్నాల కన్నాంబ, పెద్ది శ్రీనివాస్, బెల్లం నరేందర్, నరాల శ్రీకాంత్, సూరజ్, రవి కుమార్, అశ్విత్ తదితరులు పాల్గొని, ఆయన్ను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

# “నన్ను స్థాపించారు.. వదిలేశారు”

**25 నెలలుగా పనులు నిలిచిన తారు రోడ్డు శిలాఫలకం ఆవేదన**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చిగురుమామిడి మండలంలోని సుందరగిరి –ఉల్లంపల్లి గ్రామాల మధ్య రవాణా సౌకర్యం కోసం తారు రోడ్డు నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ శంకుస్థాపన చేసిన శిలాఫలకం 25 నెలలుగా పనుల పురోగతిని ఎదురుచూస్తోంది.‘నన్ను ఇక్కడ స్థాపించారు వదిలేశారు” అంటూ ఆ శిలాఫలకం తన ఆత్మకథ తానే చెబుతోంది. పనులు ప్రారంభం కాక ప్రజలు నవ్వుతూ వెళ్తున్నారని, పాలకులు స్పందించి రహదారి పనులు పూర్తి చేయాలని శిలాఫలకం వేదన వ్యక్తం చేస్తోంది.

# ఇంటింటికి సంక్షేమ పథకాలను తీసుకెళ్లండి

**-కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి**
**- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నగర విస్తృత స్థాయి సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నాయకత్వంలో డివిజన్ల అధ్యక్షులు, ఇంచార్జులు పాల్గొన్నారు.“ప్రతి ఇంటికి వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం ఇండ్లు, బతుకమ్మ చీరలు వంటి సంక్షేమ పథకాలను వివరించండి. అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడండి. కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి” అని ఆయన దిశానిర్దేశం చేశారు.“కష్టకాలంలో పనిచేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది. పార్టీ టికెట్లు అధిష్టానం నిర్ణయిస్తుంది. నేను పార్టీకి అంకితంగా పనిచేసిన ఉదాహరణ” అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. “ఎన్నికల్లో పోటీ చేయకపోయినా పార్టీ పదవుల్లో ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలి” అని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు.దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్య తదితర నేతలు పర్యవేక్షణలో కరీంనగర్ కార్పొరేషన్‌పై విజయాన్ని సాధిస్తామని నరేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.సమావేశంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, సమద్, నవాబ్ లాయక్, జీడి రమేష్, చర్ల పద్మ, ఖమ్రోద్దీన్, ఎలగందుల మల్లేశం, కుర్ర పోచయ్య, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా పక్ష కార్యక్రమాలకు హుస్నాబాద్‌లో శుభారంభం

**మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం, స్వచ్ఛ భారత్, చిత్రలేఖనం**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ పట్టణ బీజేపీ కార్యాలయంలో సేవా పక్ష కార్యక్రమాలకు శుభారంభం జరిగింది. పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రక్తదాన శిబిరం (సెప్టెంబర్ 17), స్వచ్ఛ భారత్ (18), చిత్రలేఖనం (19) కార్యక్రమాల వివరాలు వెల్లడించారు.‘75 యూనిట్ల రక్తం సేకరించే లక్ష్యంతో రక్తదాన శిబిరం నిర్వహించనున్నాం. ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మ ప్రసాదించాలి” అని శంకర్ బాబు పిలుపునిచ్చారు. శక్తి కేంద్ర ప్రభారీలుగా తోట స్వరూప, గుత్తికోండ విద్యాసాగర్, బోనగిరి రవి, వరియోగుల అనంతస్వామిబీ ప్ర???లుగా వేల్పుల నాగార్జున్, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, నారోజు నరేష్ నియమితులయ్యారు. ప్రతి బూత్ కమిటీలో 12 మంది సభ్యులతో నూతన కమిటీల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. సేవా పక్ష కార్యక్రమాలను విజయవంతం చేయడానికి బీజేపీ నాయకులను ఇంచార్జీలుగా నియమించారు.కార్యక్రమంలో వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, కాదాసు దీపికా, పోలోజు రాజేందర్ చారీ, వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, నారోజు నరేష్, తోట సమ్మయ్య, బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, కాంసాని లక్ష్మణ్, బొనగిరి రాజేష్, దాసరి లక్ష్మీనారాయణ, మల్లెత్తుల మహేష్, దొంతరబోయిన సంతోష్, పూదరి హరీష్, పోతరవేని హరీష్, ఆదర్శ్, రేణుకా, శివాణి, లక్ష్మి, అరుణా, కావ్య, సంధ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ప్రదర్శన ప్రారంభించిన కలెక్టర్

**వస్త్రాలకు ఆదరణ ఎప్పటికీ తగ్గదు: పమేలా సత్పతి**



**కరీంనగర్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కోర్టు చౌరస్తాలోని రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చేనేత ప్రదర్శన అమ్మకాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “చేనేత వస్త్రాలకు ఆదరణ ఎప్పటికీ తగ్గదు. కళాకారుల నైపుణ్యం ప్రతి వస్త్రంలో ప్రతిబింబిస్తోంది” అని పేర్కొన్నారు. పలు స్టాళ్లను సందర్శించి వస్త్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బీసీ రాజ్యాధికార సదస్సు

**హిస్సా -ఇజ్జత్-హుకుమత్‌పై దిశానిర్దేశం**



**కరీంనగర్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్, సూర్యనగర్ ఆర్టీసీ వర్క్‌షాప్ ఎదురుగా సెప్టెంబర్ 14 ఆదివారం ఉదయం 10 గంటలకు బీసీ మేధావుల సదస్సు నిర్వహించనున్నట్లు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు తెలిపారు.“బీసీలకు హిస్సా (ఆర్థిక వాటా), ఇజ్జత్ (ఆత్మగౌరవం), హుకుమత్ (రాజ్యాధికారం)” అనే మూడు అంశాలపై దిశానిర్దేశం చేస్తానని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని మండలాల నుంచి బీసీ మేధావులు, విద్యావేత్తలు, వైద్యులు, న్యాయవాదులు, కళాకారులు, సంఘాల నేతలు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**హుస్నాబాద్ అభివృద్ధికి ఎర్రజెండా పోరాటమే ఆధారం: మంద పవన్**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అక్కన్నపేట్ మండలం గౌరవెల్లి గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేముల నర్సింహులు, చీకట్ల ముత్తయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. “నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన వారసులు కమ్యూనిస్టులే. హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి సీపీఐ నిరంతరం పోరాటం చేసింది” అని ఆయన పేర్కొన్నారు.“సాయుధ పోరాటాన్ని వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నా, చరిత్రను చెరిపివేయలేరు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది” అని అన్నారు. గౌరవెల్లి రిజర్వాయర్ కోసం సీపీఐ చేసిన ఉద్యమాలను గుర్తు చేశారు.కార్యక్రమంలో కొమ్ముల భాస్కర్, యెడల వనేశ్, జేరిపోతుల జనార్దన్, ఎగ్గొజు సుదర్శన చారి, మిట్టపల్లి సుధాకర్, మంద శ్రీనివాస్, గాంభీరపు మధు, బైరి భిక్షపతి, లింగాల బాబు, రాయికుంట అశోక్, గట్టు బాబు, బోడిగే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేట్ తండాల్లో రోడ్లకు ముప్పు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అక్కన్నపేట్ మండలంలోని గిరిజన తండాల్లో వేసిన బీటీ రోడ్ల పక్కన మట్టి కొట్టుకుపోవడం వల్ల డాంబర్ రోడ్లు దెబ్బతింటున్నాయి అని మండల అధ్యక్షుడు రామాంచ మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మంజ నాయక్ తండా –జనగాం హైవే, మైసమ్మ వాగు –కందనివానిపల్లి, గండి పల్లె తండా రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, మట్టి పోయించకపోతే రోడ్లు పూర్తిగా కట్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. “రోడ్లు వేసి చేతులు దులుపుకోవడం కాదు, తండా ప్రజల కలలు కాపాడాలి” అని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనగాం వేణుగోపాల రావు, మడక రవికుమార్, సునావత్ మోహన్ నాయక్, భీముడు, కిషన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ విడుదల చేయకపోతే ప్రజాభవన్ ముట్టడి

**యుఎస్ఎఫ్ఐ హెచ్చరిక**



**కరీంనగర్, సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో జరిగిన యుఎస్ఎఫ్ఐ నగర కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నగర అధ్యక్షుడు బుస మణితేజ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాదం తిరుపతి మాట్లాడుతూ, “పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయకపోతే ప్రజాభవన్ ముట్టడికి సిద్ధమవుతాం” అని హెచ్చరించారు. విద్యార్థులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.విద్యారంగంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.